శ్రీమతే నారాయణాయ నమ: శ్రీమతే రామానుజాయ నమ:

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో...!

మన దివ్యసాకేత ధామంలో

# శ్రీరామ క్రతువు

(26-3-2018 నుండి 22-4-2018 వరకు)



ప్రియ భగవద్బంధువులారా!

మన దివ్యసాకేత ధామంలో ఈ నూతన సంవత్సరంలో లోకంలోని వారందరికి సర్వవిధములైన శ్రేయస్సు కలగాలని శ్రీస్వామివారి మంగళాశాసనములతో శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామివారిచే సంపూర్ణంగా శ్రీరామాయణం 27 రోజుల పాటు పారాయణ పూర్వకంగా మూలమంత్ర సంపుటీకృత శ్రీరామాయణ హవనం జరుగనున్నది.

**ఈ సంవత్సరంలో జరుపటానికి విశేషం ఏమిటి?**

విళంబి నామ సంవత్సరంలోనే శ్రీరామ చంద్రుడు లోకాన్ని అనుగ్రహిస్తూ అవతరించాడు. 60 సంవత్సరాలకు ఒకమారు మాత్రమే విళంబి నామ సంవత్సరాన్ని చూడగలం. ఈ కాలచక్రంలో అపర రామానుజులైన శ్రీస్వామివారి సాన్నిధ్యంలో రామచంద్రుడు అవతరించిన ఈ విళంబిని దర్శించగలుగుతున్నాం.

**శ్రీ రామ క్రతువు వలన ఫలమేమిటి?**

జనులందరికి ఆయుష్షు,ఆరోగ్యం,వంశవృద్ధి,ధన కనక వస్తు వాహనాది సమస్త సంపదలు, మంచి మిత్రులు, పుత్ర మిత్ర కళత్రాది ఉత్తమ బంధువర్గం వంటి ఈ లోకంలోని ఫలములతో పాటు, పితృ దేవతల ఉత్తారకం, స్వర్గాదుల కంటే పరమోత్కృష్టమైన మోక్షఫలములు మనకు శ్రీరాముని గుణానుభవమైన శ్రీరామాయణం వలన కలిగే తీరుతాయి.

శ్రీరామ గుణానుభవం వలన ఇది సాధ్యమేనా?

రామ రావణ యుద్ధం జరుగుతోంది.రావణుని కుమారుడైన ఇంద్రజిత్తు రణరంగంలో లక్ష్మణుడితో తలపడ్డాడు. లక్ష్మణ స్వామి దివ్యాస్త్రాలను ఎన్నిటిని ప్రయోగించినా అవి ఇంద్రజిత్తును కదపలేక పోయాయి. ఇక చివరగా లక్ష్మణుడు "ధర్మాత్మా సత్యసంధశ్చ" అంటూ రాముడి 4 గుణాలను పణంగా పెట్టి " ధశరథాత్మజుడైన రాముడు ధర్మాత్ముడు, సత్య సంధుడు, అడ్డగించలేని పరాక్రమం కలిగిన వాడే అయితే ఈ శరం ఇంద్రజిత్తును సంహరించు గాక !" అని ప్రయోగించిన బాణము ఇంద్రజిత్తుని నేలకూల్చింది. మహావీరుడైనా! లక్ష్మణునికి కూడా రామ గుణ స్మరణతోనే విజయం లభించింది. మరి ఇక మనలాంటి వారమంతా కలిసి రామ గుణాలను సంపూర్ణంగా గానం చేస్తే, కలుగని సుకృతం ఏముంటుంది? కేవలం 4 గుణాలను స్మరిస్తేనే లక్ష్మణునికి ఇంత విజయం కలిగిందే ! ఇక ఒక దాని మించి మరొక గుణ వైభవం కలిగిన శ్రీరాముని సేవిస్తే పొందలేనిది ఏముంటుంది?

అందుకే బంధువులారా! శ్రీరామ చంద్రుడు అవతరించిన శ్రీవిళంబిలో ఆచార్యుల సాన్నిధ్యంలో శ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామివారు లోక క్షేమమై ఈ పారాయణాన్ని జరుపుతున్నారు.

రండి! సర్వ లోకములకు అత్యంత క్షేమకరమైన మరియు ఈ సంసార సాగరాన్ని దాటడానికి సేతువైన 'శ్రీరామక్రతువు' ను అందరం దర్శిద్దాం! సుఖిద్దాం! తరించడమే లక్ష్యంగా తరలి వచ్చే భక్త బృందాన్ని 'శ్రీరామ క్రతువు' కై దివ్యసాకేతం స్వాగతిస్తుంది.

శ్రీమతే సర్వలోకానాం అత్యంత క్షేమ హేతవే ।
సేతవే చ భవాంభోధే శ్రీరామ క్రతవే నమ: ॥

జైశ్రీమన్నారాయణ!

## కార్యక్రమ వివరాలు

26-3-2018 సోమవారం సాయంత్రం 5.30 గం.లకు శ్రీరామ క్రతువుకై అంకురారోపణ.

27-3-2018 మంగళవారం నుండి 22-4-2018 ఆదివారం వరకు

ప్రతిరోజు ఉదయం 8 గం.ల నుండి శ్రీరామాయణ హవనం ప్రారంభం.

ప్రతిరోజు సాయంత్రం 5 గం.ల నుండి లక్ష్మి సహస్ర నామాలతో కుంకుమార్చన
విష్ణు సహస్ర నామాలతో పుష్పార్చన
సహస్ర దీపాలంకరణ సేవ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు

## విశేష కార్యక్రమాలు

30-3-2018 శుక్రవారం - అమ్మవారి తిరునక్షత్రం - లక్ష్మీపూజా, లక్ష్మీ ఆవిర్భావం.
మహిళలచే 108 కుండలను దధిమంథన క్రియ

17-4-2018 నుండి 21-4-2018 వరకు - భగవద్రామానుజాచార్య స్వామి తిరునక్షత్రోత్సవములు

## కైంకర్య వివరములు

| | |
|---|---|
| 27 రోజులూ గోత్ర నామాలతో పారాయణకై | - 2,000/- రూ.లు |
| ఒకరోజు యజ్ఞ ఉభయదారులుగా | - 5,000/- రూ.లు |

దివ్యసాకేతం, శ్రీరామనగరం,ముచ్చింతల్,శంషాబాద్.ఫోన్:- 9553549971/72

visit us:- www.chinnajeeyar.guru